అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

గురువారం 27, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :42 | పేజీలు :06


## నేను అనుకొని ఉంటే కేటీఆర్ జైల్లో ఉండేటోడు



- కుట్రపూరితంగా నన్ను కేసులో ఇరికించారు
- బెయిల్ పై వచ్చి బిడ్డ పెళ్లికి హాజరయ్యా..
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

05

## సీతక్క కంటతడి

- భర్త కుంజా రామును తలుచుకొని భావోద్వేగం
- అరుణోదయ విమలక్కను హత్తుక్కుని కన్నీరు
- కొత్తగూడ మండలం మోకాలపల్లిలో ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ

05




# ఒకే ఒక్కడు

## ఇక బీఆర్ఎస్ నుంచి ప్రోటోకాల్ ఉన్న నేతగా ఉండనున్నది తక్కలపల్లి మాత్రమే

- ఒకప్పుడు నిండుకుండలా బీఆర్ఎస్ పదవులు, ప్రజాప్రతినిధులు
- గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలను మాజీలను చేసిన ఓటమి




- పదవీకాలం ముగియడంతో మాజీలైన మరికొందరు
- తాజాగా నేటితో ముగిసిన సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ పదవీ కాలం
- మానుకోట జిల్లాలోని బీఆర్ఎస్ పరిస్థితి ఇది

04

కాలం చిత్రమైనది. ప్రజా తీర్పు అత్యంత పదునైనది. ఇందుకో ఉదాహరణ ఇది. రాజకీయంగా ప్రత్యేకత కలిగిన మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం పొలిటికల్ గా ఆసక్తికర పరిస్థితి చోటుచేసుకుంది. ఇక్కడ బీఆర్ఎస్ లో ఒకే ఒకరు మినహా పలువురు నేతలు మాజీలు అయ్యారు. ఒకప్పుడు బీఆర్ఎస్ పదవులు, ప్రజాప్రతినిధులతో నిండుకుండలా కనిపించిన ఈ జిల్లాలో ఇప్పుడు ఎమ్మెల్సీ తక్కల్ల పల్లి రవీందర్ రావు ఒకరే పదవిలో ఉండటం విశేషం. గతంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నలుగురు మున్సిపల్ చైర్మన్లతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు.. ఇలా ఎటు చూసినా బీఆర్ఎస్ నేతలు అనేకమంది పదవుల్లో ఉన్న వేళ గులాబీల హంగామా, హడావుడి కనపడింది. గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో ఎదురైన అనూహ్య ఓటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను మాజీలను చేయగా ముగిసిన పదవీకాలం మరింత మందిని మాజీలుగా మార్చేసింది. తాజాగా గురువారంతో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పదవీ కాలం కూడా ముగిసింది. దీంతో ఆదివారం ఉగాది నుంచి ప్రారంభం కానున్న కొత్త తెలుగు సంవత్సరంలో తక్కల్లపల్లి రవీందర్ రావు మాత్రమే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఈ జిల్లాలో ప్రోటోకాల్ ఉన్న నేతగా ఉండనున్నారు. - అక్షరదర్బార్, వరంగల్



## రక్తమోడుతున్న రహదారులు

- ఇవాళ ఒక్కరోజే వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి
- జనగామ, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఘటనలు
- రెండు రోజుల కింద భూపాలపల్లి జిల్లాలో లారీ బోల్తాపడి ఇద్దరు మహిళలు దుర్మరణం
- ఈ నెలలోనే మానుకోట, జయశంకర్ జిల్లాలో బైక్ యాక్సిడెంట్‌లో మరో ముగ్గురు..

05

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రహదారులు రక్తమోడుతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో ద్విచక్రవాహన ప్రమాదాలే అధికంగా ఉంటున్నాయి. మృతుల్లోనూ యువతే ఎక్కువగా ఉండటం కలవరపెడుతోంది. ఇవాళ ఒక్క రోజే వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. రెండు రోజుల కిందట జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లారీ దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈనెల 3న భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు, 8న మానుకోట జిల్లాలో ఒకరు ఆక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయారు.

- అక్షరదర్బార్, వరంగల్



## జోహార్ సారన్న

- మావోయిస్టు నేతకు కన్నీటి వీడ్కోలు
- తరాలపల్లిలో ముగిసిన అంత్యక్రియలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




# నో రూల్స్.. నో చెకింగ్స్!

- మళ్లీ క్వారీల్లో వసూళ్ల దందా
- ఇసుక క్వారీల్లో ప్రైవేట్ వ్యక్తుల హల్చల్
- ఇష్టారీతిగా క్వారీల నిర్వహణ
- పేరుకే అన్నట్లుగా ఆ అధికారి విధులు
- ప్రభుత్వ లక్ష్యం నిర్లక్ష్యమవుతున్న వేళ

అక్షరదర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో మళ్లీ రూల్స్ అటకెక్కాయి. క్వారీలను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు నడిపించుకుంటున్న తీరు అక్కడ హాట్ టాపిక్ గా మారుతున్నది. క్వారీల్లో ఎలా ఛాన్స్ దొరికితే అలా వసూళ్ల పర్వాన్ని ఇక మొదలెడుదామా అంటూ గోతి కాడ గుంట నక్కల్లా కాంట్రాక్టర్లు వేచి చూస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే ఆయా క్వారీల్లో పార్కింగ్, ఇసుక వేసి తీసినందుకు జేసీబీ ఛార్జీల పేరుతో ఒక్కో లారీకి సుమారు రూ.వెయ్యి చొప్పున ఆయా క్వారీల వసూలు చేస్తున్నట్లుగా సమాచారం. అంటే ఒక్కో క్వారీకి 100 ఇసుక లారీల చొప్పున వేసుకున్న రూ.లక్ష మేర అక్రమ వసూళ్లు క్వారీ నిర్వాహకులు రాబడుతున్నట్లుగా లెక్కలు చెబుతున్నాయి. ఇదేంటని ఎవరైన ఇసుక లారీ డ్రైవర్ ప్రశ్నించినట్లయితే ఇష్టమైతే లోడింగ్ చేసుకో లేదంటే వెళ్లిపో అంటూ దబాయింపులకు పాల్పడుతున్నట్లుగా డ్రైవర్లు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ తతంగాన్ని ఆపాల్సిన సంబంధిత అధికారులు కాస్తా క్వారీ కాంట్రాక్టర్ల చేతిలో కీలు బొమ్మల్లా మారుతూ వారికే వత్తాసు పలుకుతున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

## - క్వారీల వద్ద ప్రైవేట్ వ్యక్తుల హల్చల్

మహదేవపూర్ మండలంలో నడుస్తున్న ఇసుక క్వారీల్లో కొందరు ప్రైవేట్ వ్యక్తులు హల్చల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.లోకల్ లారీ ఓనర్లమంటూ చెప్పుకునే కొందరు వ్యక్తులు ఆయా క్వారీ వద్దకు వెళ్లి గొడవలకు దిగుతుండడం బహిరంగ రహస్యమనే చెప్పుకోవచ్చు. ఈ క్రమంలోనే మా దారి రహదారి అంటూ సాయంత్రం ఆరు దాటితే ఎలాంటి క్యూలైన్ లేకుండా లోడింగ్ చేయాలంటూ హుకూం జారీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.దీంతో సాయంత్రం ఆరు దాటిన తర్వాత సెపరేట్ గా వారి లారీలు వెళ్లడమే కాకుండా వారి లారీల వెనుక మిగతా లారీలను సైతం పంపిస్తూ లారీకో రేట్ చొప్పున క్యాష్ చేసుకుంటున్నట్లుగా స్థానికంగా ప్రచారం జరుగుతుంది.ఈ నేపథ్యంలో రెండు,మూడు రోజులుగా క్యూలైన్ లో ఎదురుచూస్తున్న లారీ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఎవరైన లారీ డ్రైవర్లు ప్రశ్నించినట్లయితే వారిపై దాడులకు ఉసిగొల్పడానికే ఆ ప్రైవేట్ వ్యక్తులను క్వారీ కాంట్రాక్టర్లు వాడుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

## - పేరుకే ఆ అధికారి..?

ఇసుక క్వారీల్లో అక్రమాలను అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత అధికారుల్లో ఒకరైన ఆ అధికారి పేరుకే అన్నచందంగా వ్యవహరిస్తున్నట్లుగా స్థానికులు కామెంట్ చేస్తున్నారు. ఏదో బాధకే బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లుగా ఇలా వచ్చామా.. అలా వెళ్లామా అనే రీతిలో సారు వారి రోజు వారి విధులుగా ఉంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నిర్లక్ష్యమవుతున్న తరుణంలో కొరడా ఝుళిపించాల్సిన ఆ అధికారే కాంట్రాక్టర్ల ధన విధానానికి మోకరిల్లుతున్నట్లుగా బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. క్వారీల్లో అక్రమాలపై ఎవరైనా కంప్లైంట్ ఇద్దామనుకుంటే నాకేం తెలియదని అంతా హెడ్ ఆఫీసేనని నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. క్వారీల్లో కనీస నిబంధనలు పాటించేలా చూడడం బరువుగా మారిందని ఓ వర్గం చర్చించుకుంటుండడం గమనార్హం. గత కొన్ని నెలల క్రితం ఇసుక క్వారీల్లోని అక్రమాలపై ఉక్కుపాదం మోపిన అధికారులు కాస్తా చల్లబడిన తీరు చూస్తుంటే క్వారీల్లో మళ్లీ పాత రోజులు వచ్చే అవకాశాలున్నట్లుగా సర్వత్రా చర్చించుకుంటున్నారు.

# శ్రీనివాస్ రెడ్డి పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు : రాయపర్తి మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన మన కలం రిపోర్టర్ చిర్ర రాజేందర్ గౌడ్ తండ్రి చిర్ర వెంకన్న గౌడ్ కు కాలుకు గాయమై, చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని ఇంటి వద్ద ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ చిన్నాల వనజ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస రెడ్డి

# మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టు

అక్షర దర్బార్,తొర్రూరు : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. గురువారం తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న క్రమంలో తొర్రూరు పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ... అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వెంకటాపురం మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, అమ్మాపురం మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, ఖానాపురం మాజీ సర్పంచ్ సోమయ్య, పెద్ద మంగ్య తండా మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్ లు ఉన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండలోని రెడ్ క్రాస్ భవనంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి ప్రావీణ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈవీ శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె సుధాకర్ రెడ్డి, సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ల రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఏప్రిల్ 20న సర్వసభ్య సమావేశం

- ఎస్సార్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ కమిటీ నిర్ణయం

అక్షరదర్బార్, హనుమకొండ: ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 20న నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పోలాడి రంగారావు, ప్రధాన కార్యదర్శి వేముల అనంత రెడ్డి, ఉపాధ్యక్షుడు డి సంజీవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యుల సంక్షేమం కోసం టీఎంసీ/డబ్ల్యూజీ ఎల్/డీసీవో/2019/141, తేది 26–09–2019న సొసైటీని ఏర్పాటు చేసినప్పటికీ అప్పటి పాలక వర్గం కనీసం సర్వ సభ్యసమావేశాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. సొసైటీ పేరున ఇప్పటికీ బ్యాంక్ అకౌంట్ తీయకపోవడం, ఫోర్జరీ సంతకాలతో మెంబర్షిప్ చేయడం, భూమి అమ్మిన డబ్బులను బ్యాంకులో జమ చేయకపోవడాన్ని తప్పుబట్టారు. సొసైటీ సభ్యులకు జవాబుదారీగా ఉండాలన్న సంకల్పంతో ముగ్గురితో ఒక తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఏప్రిల్ 20న ఉదయం 10.30 గంటలకు హనుమకొండ సుబేదారి రెవెన్యూకాలనీలోని పోతూరి ప్రతాప్ రెడ్డి ఇంటి వద్ద సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎస్సార్ సొసైటీ సభ్యులందరూ పాల్గొని తమ అభిప్రాయాలను కమిటీతో పంచుకోవాలని కోరారు.



# పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం..

- డిసెంబర్ నాటికి దేవాదుల పూర్తి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దేవాదుల నీటి పంపింగ్ లాంఛనంగా ప్రారంభం

అక్షరదర్బార్, హనుమకొండ: పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట శివారు దేవాదుల పంపింగ్ స్టేషన్ ఫేజ్ –3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, యశస్వినిరెడ్డి చేరుకోగా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదలశాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగంతోపాటు మోటార్ యూనిట్లను పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజినీర్ల బృందంతో సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# యువకుడికి జైలు శిక్ష

అక్షర దర్బార్, ఆత్మకూర్ : అజాగ్రత్తగా బైకు నడిపి, వ్యక్తి మృతికి కారకుడైన, యువకునికి జైలు శిక్ష విధించినట్లు పరకాల మెజిస్ట్రేటివ్ శాలిని లింగం గురువారం తెలిపారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన నామాల రాజేష్ తన బైక్ నీరుకుల్లా క్రాస్ నుండి నీరుకుల్లా గ్రామము వైపు నుండి అతివేగముగా అజాగ్రత్తగా రాంగ్ సైడ్ నడుపుకుంటు వస్తూ నీరుకుల్లా క్రాస్ వద్దకి రాగానే నడుచుకుంటూ వస్తున్న అర్షం ఇస్తారీ ని డి కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయం లో ఆత్మకూర్ పోలిస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగా విచారణ జరిపి పోలీసు అధికారులు ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్ట్ కి పంపించారు.పరకాల మేజిస్ట్రేట్ సాక్షాలను విచారించిన అనంతరం పరకాల మేజిస్ట్రేట్ శాలిని లింగం బైక్ నడిపిన వ్యక్తి కి సంవత్సరం కఠిన కారాగారా శిక్ష,, రూ.5వేలు జరిమానా విధించనైనది . ఇట్టి కేసులో సాక్షులను విచారించడంలో ఏపీపీ ఏ.రుధిర సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన శ్రీనివాస ప్రసాద్ కోర్ట్ కానిస్టేబుల్ ని పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్పెక్టర్ సంతోష్, ఎస్సై పి. తిరుపతి అభినందించారు.



# నాగుర్ల పరామర్శ...

అక్షర దర్బార్, పరకాల : హసన్ పర్తి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ తల్లి సారమ్మ ఇటీవల పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, సారమ్మ చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితో పాటు నాయకులు జెండా రాజేష్, కొడగాని నరసింగరావు, డా. మోటె చిరంజీవి, మాజీ సర్పంచులు సాంబరెడ్డి, కిరణ్, పిఎసిఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# మామపై కోడలు దాడి


## మూడేళ్ల జైలు శిక్ష

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పోతు లత వైఫ్ ఆఫ్ రమేష్ భూమి విషయంలో గొడవ పడి పోతు రాములు అనే వ్యక్తి గంగిరేనీ గూడెం గ్రామానికి చెందిన అనే అతన్ని గుణ పెంకతో కొట్టగా శాయంపేట పిఎస్ నందు 2019వ సంవత్సరంలో పోతు లతపై కేసు నమోదు కాగా విచారణ జరిపి పోలీసు వారు చార్జి సీట్ ఫైల్ చేసి పరకాల కోర్టుకు పంపడమైనది. పరకాల మెజిస్ట్రేట్ సాక్షులను విచారించిన అనంతరం పరకాల మెజిస్ట్రేట్ అయినా లింగం శాలిని సదరు పోతు లతకు మూడు సంవత్సరాల సాధారణ కారాగార శిక్ష మరియు 5000 రుసుము విధించడం అయినది. కేసులో సాక్షులను విచారించడంలో ఏపీపీ రుధిర కర్రు సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితురాలకి సిక్షపడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వహించిన సతీష్ కోర్టు కానిస్టేబుల్ ని పరకాల ఏసీబీ సి సతీష్ బాబు పరకాల ఇన్స్పెక్టర్ మరియు శాంపేట సబ్ ఇన్స్పెక్టర్ పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే మురళీ నాయక్ కు

# మంత్రి పదవి ఇవ్వాలి

### 101 కొబ్బరికాయలకొట్టి మహబూబాబాద్ ముత్యాలమ్మగుడిలో పూజలు




అక్షర ధర్బార్ మహబూబాబాద్ : మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కు మంత్రిపదవి రావాలని కోరుతూ గురువారం రోజున స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు మాట్లాడుతూ స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించామని వారు అన్నారు ఎస్టీ లంబాడా కు మంత్రి పదవి ఇవ్వాలని అది కూడా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి మాత్రమే ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, సిరిపురం వీరు, బంజెర వెంకట్ రెడ్డి, గోనె శ్యామ్, నరేష్ రెడ్డి, కోలా సత్యం, కొండి సాయికిరణ్ నేత, ఆల్వాల లాలయ్య, మల్లేష్, గుంజె హన్మంతు, గుగులోత్ చెక్రు, నారాయణ్ సింగ్ తో పాటు ఎమ్మెల్యే మురళీ నాయక్ అభిమానులు పాల్గొన్నారు

# ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి




అక్షర ధర్బార్ మహబూబాబాద్ : నేడు పామర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఐఐటి మహబూబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కోచింగ్ సెంటర్ లో చదువుతున్న పట్ల గౌతమ్ కేంద్ర నవోదయ ఎగ్జామ్ లో ర్యాంకు సాధించినందుకుగాను గురువారం రోజున కోచింగ్ సెంటర్ లో డైరెక్టర్ లక్ష్మణ్ పామర్ ఆధ్వర్యంలో పట్ల గౌతమ్ కు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మానుకోట విద్యార్థులు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారని వారు అన్నారు పోటీ పరీక్షలలో మానుకోట విద్యార్థులు మంచి ప్రతిభ కనపరుస్తున్నారని వారు తెలిపారు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐఐటి సెంటర్ ఈ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దడంలో ముందు వరుసలో ఉన్నదని వారు అన్నారు ఈ ప్రాంతంలో నవోదయ సైనిక్ మరియు ఇతర కాంపిటీషన్ ఎగ్జామ్స్ లలో విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మణ్ పామర్ ప్రిన్సిపాల్ అనూష పట్ల గౌతమ్ తల్లిదండ్రులు కృష్ణవేణి రవి, బానోతు రాంబాబు లావుడియా రమేష్ గుగులోతు భద్రాజి పూర్ణచందర్ పెరుగు కుమార్ డి రమేష్ పాల్గొన్నారు

# ఒకే దేశం ఒకే ఎన్నిక అభివృద్ధికి సంకేతం

### వరంగల్ పార్లమెంట్ బిజెపికో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు..



అక్షర దర్బార్ చిట్యాల: ఒకే దేశం ఒకే ఎన్నిక భారత ప్రజాస్వామ్య అభివృద్ధికి ఐక్యతకు సంకేతంగా తెలుస్తుందని వరంగల్ పార్లమెంటరీ స్థాయి బిజెపి కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన లింగంపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ 1984లో భారతీయ జనతా పార్టీ ఒకే దేశం ఒకే ఎలక్షన్ నినాదంతోని ముందుకు రావడం జరిగిందని దీని ద్వారా ఆర్థికంగా చాలా లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు ఒకేసారి లోక్ సభ శాసనసభ ఎలక్షన్స్ జరపాలని మరియు 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినట్లయితే అభివృద్ధి పరంగా గాని ఆర్థికంగా గాని భారతదేశానికి ఎంతో లాభం ఉంటుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి బిజెపి సైనికుని పై ఉన్నదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ పబ్బం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టి ఒకేసారి ఎలక్షన్లు జరుగుతే దేశం ఏ విధంగా అభివృద్ధి చెందితుందో వివరించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకట రాజ వీరు చెక్క నరసయ్య గజనాల రవీందర్ గుండ సురేష్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు వివిధ మోర్చాల అధ్యక్షులు గోపగాని స్వామి అనుపమ మహేష్ సాదసదానందం సంపత్ రావుల రాకేష్ కెంసారపు ప్రభాకర్ బుర్రి తిరుపతి చింతల రాజేందర్ ర్యాకం శ్రావణ్ ఏ లేటిజయపాల్ ఉమ్మన వెని రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ ను సద్వినియోగ పరుచుకోవాలి

### నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట/దుగ్గొండి, అక్షర దర్బార్: రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హత గల ప్రతీ ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.దుగ్గొండి మండల గిర్నిబావి గ్రామంలో గల జిఆర్బీ ఫంక్షన్ హాల్లో జరిగిన రాజీవ్ యువ వికాస పథకం సమావేశం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు.రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ల కార్పొరేషన్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకురావడం హర్షణీయమని వెల్లడించారు.మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ మాట్లాడుతూ దుగ్గొండి మండల యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోడానికి దరకాస్తులు చేసుకోవాల్సిందిగా శ్రీనివాస్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధన్జ్యానాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నరసింగరావు ,తాజా మాజీ సర్పంచులు క్లస్టర్ ఇంఛార్జ్ లు ఇంగోలి రాజేశ్వర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి ,గోగుల ప్రకాశ్ రెడ్డి,నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్,బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినే నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు, రొట్టె రమేష్,వివిధ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండించండి

### సర్పంచ్ ల ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్

అక్షర ధర్బార్ మహబూబాబాద్ : గ్రామాల అభివృద్ధికి ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేసి అప్పులు పాలైన తమ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలనీ కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేశారని మాజీ సర్పంచుల ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం రోజున చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని వారు ఆవేదన వ్యక్తం చెందారు నిజాయితీ గా గ్రామాల్లో పనులు చేసిన మాకు బిల్లులు రాక నానా ఇబందులు పడుతున్నామని పెట్టిన డబ్బులు రాక వడ్డీలు కట్టలేక సర్పంచ్ లు ఏమి చేయాలో అర్థం కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు అన్నారు దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని పెండింగ్ బిల్లులు ఇప్పటికైనా చెల్లించకుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు సంద వీరన్న సుమన్ మహ్మద్ షపి భూక్యా సింధు మేడి శారద అంగోత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# తొర్రూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా అలినేని ముకుందరావు

అక్షర దర్బార్,తొర్రూరు : తొర్రూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అలినేని ముకుందరావు, జనరల్ సెక్రెటరీగా మైలపాక అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆర్కే ఘనపురం, జాయింట్ సెక్రెటరీగా మిడతపల్లి ఎల్లేష్, ట్రేసరర్ గా నాగరాజు మాదగాని, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా పల్లవి, ఈసీ మెంబర్లుగా బాసిపంగు వెంకటేశ్వర్లు, జెల్లా భాస్కర్, లేడీ ఈసీ మెంబర్ గా విజయలు ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారులు బండపల్లి వెంకన్న, సైదులు తొనుకునూరి లు ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల విలువలు కాపాడుతూ, తమ సంక్షేమం, కక్షిదారుల సేవల కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.







# ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి

## - తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

అక్షరదర్బార్, పాలకుర్తి: సాగునీరు అందక ఎండిన పంటలకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ మెంబర్ చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో పాలకుర్తి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అర్హులైన వారికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు. ఎండిన పొలాలను సర్వే చేసి ఎకరాకు రూ.50వేల చెప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ పి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరిపెల్లి కొమురయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్కడు



- ఒకప్పుడు నిండుకుండలా బీఆర్ఎస్ పదవులు, ప్రజాప్రతినిధులు
- గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను మాజీలను చేసిన ఓటమి
- పదవి కాలం ముగియడంతో మాజీలైన మరికొందరు
- తాజాగా నేటితో ముగిసిన సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ పదవి కాలం
- ఇక బీఆర్ఎస్ నుంచి ప్రోటోకాల్ ఉన్న నేతగా ఉండనున్నది తక్కలపల్లి మాత్రమే
- మానుకోట జిల్లాలోని బీఆర్ఎస్ పరిస్థితి ఇది

అక్షరదర్బార్, వరంగల్ : కాలం చిత్రమైనది. ప్రజా తీర్పు అత్యంత పదునైనది. ఇందుకో ఉదాహరణ ఇది. రాజకీయంగా ప్రత్యేకత కలిగిన మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం పొలిటికల్ గా ఆసక్తికర పరిస్థితి చోటుచేసుకుంది. ఇక్కడ బీఆర్ఎస్ లో ఒకే ఒకరు మినహా పలువురు నేతలు మాజీలు అయ్యారు. ఒకప్పుడు బీఆర్ఎస్ పదవులు, ప్రజాప్రతినిధులతో నిండుకుండలా కనిపించిన ఈ జిల్లాలో ఇప్పుడు ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు ఒకరే పదవిలో ఉండటం విశేషం. గతంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నలుగురు మున్సిపల్ చైర్మన్లతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు.. ఇలా ఎటు చూసినా బీఆర్ఎస్ నేతలు అనేకమంది పదవుల్లో ఉన్న వేళ గులాబీల హంగామా, హడావుడి కన పడింది. గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో ఎదురైన అనూహ్య ఓటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను మాజీలను చేయగా ముగిసిన పదవీ కాలం మరింత మందిని మాజీలుగా మార్చేసింది. తాజాగా గురువారంతో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పదవీ కాలం కూడా ముగిసింది. దీంతో ఆదివారం ఉగాది నుంచి ప్రారంభం కానున్న కొత్త తెలుగు సంవత్సరంలో తక్కల్లపల్లి రవీందర్ రావు మాత్రమే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఈ జిల్లాలో ప్రోటోకాల్ ఉన్న నేతగా ఉండనున్నారు.

## - గతంలో నిండుకుండలా...

కొద్ది నెలల క్రితం వరకు మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పదవులు, ప్రజాప్రతినిధులతో నిండుకుండలా ఉండేది. 2023 చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఈ జిల్లాలో బీఆర్ఎస్ నుంచి మంత్రివర్గంలో సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నారు. మహబూబాద్, డోర్నకల్ నుంచి శంకర్ నాయక్, డీఎస్ రెడ్యానాయక్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఓటమి ఎదురుకావడంతో దయాకర్ రావు, రెడ్యానాయక్, శంకర్ నాయక్ మాజీలు కాగా సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీగా మాత్రమే మిగిలిపోయారు. ఆ తర్వాత మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోను బీఆర్ఎస్ కు గట్టి ఎదురు దెబ్బ తగలడంతో అప్పటివరకు మహబూబాబాద్, వరంగల్ లోక్ సభ స్థానాల నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన మాలోతు కవిత, పసునూరి దయాకర్ పరాజయంతో మాజీలయ్యారు. ఇక గత 13 నెలల్లో ముగిసిన పదవీకాలం ఈ జిల్లాలో బీఆర్ఎస్ కు చెందిన జడ్పీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మహబూబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపల్ చైర్మన్లతోపాటు తొర్రూరు, కేసముద్రం, మహబూబాబాద్ సహా ఇతర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులను మాజీలను చేసింది. తాజాగా సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ పదవీకాలం గురువారంతో ముగిసింది. దీంతో ఇక బీఆర్ఎస్ నుంచి మానుకోట జిల్లాలో ప్రోటోకాల్ ఉన్న నేతగా ఒకే ఒక్కడు తక్కలపల్లి రవీందర్ రావు మాత్రమే ఎమ్మెల్సీగా ఉండనుండటం రాజకీయంగా చర్చనీయమైంది. చిత్రమంటే ఇదేనేమో.

# సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులకు ఆహ్వానం..

## వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్..



అక్షర దర్బార్, పరకాల : వ్యవసాయ యాంత్రికరణ పథకం క్రింద సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు నడికూడ మండలానికి కేటాయించబడింది. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన మహిళా రైతులకు మాత్రమే 50% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించబడుతుందని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నడికూడ మండలానికి 5- బ్యాటరీ స్ప్రేయర్లు (జనరల్ -3, ఎస్టి -2), 5-పవర్ స్ప్రేయర్లు (జనరల్ 4, ఎస్టి -1), 2 రోటవేటర్లు (జనరల్ -1, ఎస్సీ -1), ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరికరాలు (జనరల్) లకు కేటాయించబడినదని ఆసక్తి ఉన్న మహిళా రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరికరాలకు రిజిస్ట్రేషన్ పేపర్ తో సహా దరఖాస్తును మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈనెల 29వ తేదీలోగా అందజేయాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : బిజెపి పరకాల పట్టణ శాఖ మాజీ కార్యదర్శి కుంటమల్ల గణేష్ తండ్రి నాగభూషణం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం పరకాల పట్టణ బిజెపి నాయకులు నాగభూషణం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, నాయకులు సత్యనారాయణ, సంగా పురుషోత్తం, ముత్యాల దేవేందర్ తదితరులు ఉన్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో చిట్యాల మండలంలోని గుంటూరు పల్లి, తిరుమలాపూర్ గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రజలు పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పలు జాగ్రత్తలు పాటించాలని వేసవి తాపం దినదినం పెరుగుతున్నందున మూగజీవాలకు అవసరం ఉన్న దాన నీటిని సమృద్ధిగా అందించి కాపాడుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ ఏ అజయ్, ఏడి డిఆర్ వెంకన్న, డైరెక్టర్లు మెరుగు లక్ష్మి , భూక్య రాజు నాయక్, మార్కెట్ కమిటీ సెక్రటరీ కనుక .శేఖర్, పశు వైద్య సిబ్బంది గోపాలమిత్ర లక్ష్మణ్, సుజాత. కరుణాకర్.సోనీ. మరియుమార్కెట్ కమిటీ సిబ్బంది బొచ్చు రాజు పడదల దేవేందర్ రావు రైతులు అల్లం సమ్మయ్య నర్ర శివరామకృష్ణ ముద్దన నాగరాజు పాల్గొన్నారు.



# రక్త మోడుతున్న రహదారులు

- ఇవాళ ఒక్కరోజే వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి
- జనగామ, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఘటనలు
- మొన్న భూపాలపల్లి జిల్లాలో లారీ బోల్తాపడి ఇద్దరు మహిళలు దుర్మరణం
- ఈనెలలోనే మానుకోట, జయశంకర్ జిల్లాల్లో బైక్ ప్రమాదాల్లో మరో ముగ్గురు..

అక్షరదర్బార్, వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో రహదారులు రక్తమోడుతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో ద్విచక్రవాహన ప్రమాదాలే అధికంగా ఉంటున్నాయి. మృతుల్లోనూ యువతే ఎక్కువగా ఉండటం కలవరపెడు తోంది. ఇవాళ ఒక్క రోజే వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. రెండు రోజుల కిందట జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లారీ దూసుకె ళ్లిన ఘటనలో ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈనెల 3న భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు, 8న మానుకోట జిల్లాలో ఒకరు ఆక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయారు.

## చాగల్లులో వాచర్..

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లులో వాటర్ ట్యాంకర్‌ను ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో రోడ్డు పక్కన మొక్కలకు నీళ్లు పోస్తున్న వాచర్ బంద హరీష్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యాంకర్ డ్రైవర్ బెజ్జం రమేష్ (35)కు స్వల్ప గాయాలయ్యాయి. లారీకి, వాటర్ ట్యాంకర్‌కి మధ్యలో మృతదేహం ఇరుక్కు పోవడంతో నుజ్జునుజ్జు అయింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని సమా చారం. మృతుడు మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు.

## గవిచర్లలో యువకుడు

వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలో బైక్‌పై వెళ్తున్న యువకుడిని కంటైనర్ లారీ ఢీకొట్టడంతో గ్రామానికి చెందిన గాలి చందు (17) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే దవాఖానకు తరలిస్తుం డగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు





నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పున్నేలు వద్ద గుర్తు తెలియని వ్యక్తి..

- హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు క్రాస్ రోడ్ వద్ద గురువారం ఉదయం వద్ద వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఏకశిలా టెక్నో స్కూల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.
- రెండు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ శివారులో పొలంలో కలుపుతీస్తున్న ఇద్దరు కూలీలపైకి లారీ దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మహిళలు మోపిడి పూలమ్మ, మోపిడి సంధ్య అక్కడికక్కడే మరణించారు.
- ఈనెల 8న మహబూబాబాద్ జిల్లా బయ్యారం, గంగారం మండలాల సరిహద్దులోని మిర్యాలపెంట వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే పడిపోయి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో ఖమ్మం జిల్లాకు చెందిన 26 ఏళ్ల యువకుడు కళ్యాణ్ మృతి చెందాడు.
- ఈనెల 3న భూపాలపల్లి జిల్లా రాంపూర్ గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. రెండు అధిక సీసీ గల వాహనాలు కావడం అతివేగంగా నడపడం ప్రమాదానికి కారణమైంది.
- జనవరి 26న వరంగల్ జిల్లా మామునూరులో ఇసుక స్తంభాల లోటుతో వరంగల్ వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఇనుప స్తంభాలు అదే దారిలో వెళ్తున్న ఆటోపై పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. మద్యం మత్తులో లారీ డ్రైవర్ అతివేగంగా వాహనం నడపడమే ప్రమాదానికి కారణమైంది.

# నేను అనుకొని ఉంటే కేటీఆర్ జైల్లో ఉండేటోడు

- కుట్రపూరితంగా నన్ను కేసులో ఇరికించారు
- బెయిల్ పై వచ్చి బిడ్డ పెళ్లికి హాజరయ్యా..
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్



అక్షర దర్బార్, హైద రాబాద్: తాము కక్షపూ రిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైలులో ఉండేవారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిం చారు. అసెంబ్లీలో ఆయన బడ్జెట్పై చర్చకు సమాధానం ఇచ్చారు. అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారని, డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారని గుర్తు చేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో తనను జైలులో పెట్టి వేధించా రని ఆరోపించారు. తన బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిలుపై వచ్చి వెళ్లానని గుర్తు చేసుకున్నారు. తాను కూడా అలా ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌కు జైలులో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇస్తానని అన్నానని గుర్తు చేశారు. కానీ అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్ష రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని, కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది మమ్మల్ని అడుగుతున్నారని అన్నారు.

## రూ.7625 కోట్లు తాము చెల్లించాం

బీఆర్ఎస్ మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేసిందని, తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకు న్నారని, రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలే దని సీఎం ఆరోపించారు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్ల రుణమాఫీ చేశారని, నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసి నందుకు వాటికి వడ్డీ రూ.8500 కోట్లు పైగా అయ్యిందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే రూ.26 వేల కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టు కుని రైతుబంధు కూడా వేయలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎగ వేసిన రైతుబంధు రూ.7625 కోట్లు తాము చెల్లించామని అన్నారు. వరి వేస్తే ఉరే అని స్వయంగా సీఎం బెదిరించారని, తాము మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులు మేం పది నెలల్లో చేశామని పేర్కొన్నారు. వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని, వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని ఆరోపించారు.

# జోహార్ సారన్న

- మావోయిస్టు నేతకు కన్నీటి వీడ్కోలు
- తరాలపల్లిలో ముగిసిన అంత్యక్రియలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు



అక్షరదర్బార్, వరంగల్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ దండకా రణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు అంకేశ్వరపు సారయ్య అలియాస్ సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళికి ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. స్వగ్రామం హన్మకొండ జిల్లా కాజీపేట మండలం తరాలపల్లి గ్రామంలో గురువారం అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. వేలాదిగా గ్రామస్తులతోపాటు ప్రజా సంఘాలు విప్లవ సానుభూతిపరులు అంతిమయాత్రకు హాజరయ్యారు. బంధు మిత్రుల సంఘం, పౌర హక్కుల సంఘం, పలు పార్టీల నాయకులు సారయ్య భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అంతిమయాత్ర విప్లవ పాటలతో, ప్రజా నినాదాలతో సాగింది. కాగా సారయ్య తండ్రి నాలుగేళ్ల క్రితం, తల్లి మూడేళ్ల క్రితం కన్నుమూశారని గ్రామస్తులు తెలిపారు.

# సీతక్క కంటతడి

- భర్త కుంజా రామును తలుచుకొని భావోద్వేగం
- అరుణోదయ విమలక్కను హత్తుక్కుని కన్నీరు
- ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ



అక్షరదర్బార్, మహబూబాబాద్: మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త, ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాప కుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ ఇవాళ గురువారం కొత్తగూడ మండలం మోకాలపల్లి లో జరిగింది. తుడుం దెబ్బతోపాటు ఆదివాసీల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేజీపై అరుణోదయ విమలక్కను హత్తుక్కుని మంత్రి సీతక్క కంటతడి పెట్టుకున్నారు. సీతక్క కంటతడి పెట్టడంతో మంత్రి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు.

# పాలకుర్తి గోపికి సన్మానం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపికి బిఆర్ఎస్ వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కౌన్సిలర్ గా 17 వ వార్డు ప్రజలకు సేవలందించి ప్రజల కష్ట సుఖ లో మామయ్యకమై వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేసినారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చట్ల వెంకటేశ్వర్లు,చందుపట్ల నరసింహారెడ్డి, నక్క చిరంజీవి, మోటము భద్రయ్య, సారంగపాణి, రాయబారపు అనిల్, బండి శ్రీనివాస్, అల్తాఫ్, సాంబశివ రెడ్డి, యేసు, పి రజిత, కోమల, శయిని, జెరిన తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915